ఓటరు ముసాయిదా జాబితా విడుదల

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 6 (నమస్తే తెలంగాణ) : భూపాలపల్లి నియోజకవర్గానికి (108) చెందిన ఓటరు ముసాయిదా జాబితాను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆర్డీవో రమాదేవి శనివారం సాయంత్రం విడుదల చేశారు. ఈ జాబితాను ఆర్డీవో కార్యాలయంతో పాటు నియోజకవర్గంలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో ఓటర్ల పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో మొత్తం 2,73,649 మంది ఓటర్లుండగా ఇందులో పురుషులు 1,35,900, మహిళలు 1,37,744, ట్రాన్స్‌జెండర్లు ఐదుగురు ఉన్నట్లు పేర్కొన్నారు. జాబితాలో ఏమైనా తప్పులుంటే కార్యాలయ పని వేళల్లో తెలపాలని కోరారు. అలాగే 2024 జనవరి 1 ఆధారంగా కొత్తగా 18 ఏళ్లు నిండినవారు ఫారం 6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఏవైనా అభ్యంతరాలుంటే ఫారం 7 ద్వారా తెలుపవచ్చని, స్థాన చలనం సంబంధిత మార్పుల కోసం ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తుది జాబితాను ఈనెల 8న ప్రచురిస్తామని, దీని ఆధారంగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కస్తూర్బా కళాశాలకు ప్రభుత్వ స్థలం అప్పగింత

ఏటూరునాగారం, జనవరి 6 : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల పక్కనే ఉన్న సర్వే నెంబర్ 210లోని 18 గుంటల స్థలాన్ని కళాశాల కోసం కేటాయించారు. ఈ మేరకు సంబంధిత ఉత్తర్వు కాపీలను పాఠశాల ప్రత్యేకాధికారి అరుణ, ఇతర ఉపాధ్యాయ బృందానికి స్థానిక తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ సత్యనారాయణ అందజేశారు. రెండేళ్ల క్రితం పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయగా, అవసరమైన భవన నిర్మాణానికి పక్కనే ఉన్న స్థలాన్ని కేటాయించాలని పాఠశాల తరపున జిల్లా కలెక్టర్‌కు గతంలో విన్నవించారు. దీంతో ఆ స్థలాన్ని కేటాయించగా, పాఠశాల ప్రత్యేకాధికారి అరుణ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివాసీ సంఘం నాయకులు యాదయ్య, రాజు పాల్గొన్నారు.

పత్రాలను అందజేస్తున్న తహసీల్దార్

రేగొండ ఎస్సై బదిలీ

రేగొండ, జనవరి 6 : రేగొండ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి బదిలీ అయ్యారు. 2021 డిసెంబరు నుంచి ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఆయనను ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి బదిలి చేస్తూ శుక్రవారం రాత్రి ఎస్పీ కిరణ్ ఖరే ఉత్తర్వులు జారీ చేశారు. రేగొండ ఎస్సైగా ఇంకా ఎవరినీ నియమించలేదు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Thula Raghuveer, S/o: Srinivasulu, Age: 46 years, Occ: Business, R/o Premnagar H/o: Mulugu village and mandal of Warangal dist (Presently now Mulugu dist) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Premnagar H/o: Mulugu village, a RCC slab house bearing number 10-80 to an extent of 110.00 Square yards its equivalent to an extent of 92.4 Square meters, in which a constructed RCC slab house was to an extent of 420.00 Square feets, within the boundaries bounded on:East: Place of Thula Sudharshan,West: Hanuman Temple,North: GP Road,South: R&B Road,is situated Premnagar H/o: Mulugu village and mandal of Warangal dist (Now presently Mulugu dist)

Date: 27-12-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

గిరిజనులకు స్పెషల్ డీఎస్సీ నిర్వహించాలి

వాజేడు, జనవరి 6 : గిరిజనుల కోసం స్పెషల్ డీఎస్సీని నిర్వహించాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పేరె జానకీరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయడంతోపాటు నాలుగో తరగతి ఉద్యోగులకు నెలనెలా వేతనాలివ్వాలని, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు తక్షణమే చేపట్టాలని కోరారు. ఈ నెల 8న ఏటూరునాగారంలో జరిగే ఆదివాసీ నిరుద్యోగుల సభకు బీఈడీ, టీటీసీ పూర్తిచేసిన నిరుద్యోగులు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు హాజరుకావాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అంజనా హోమియో క్లినిక్

★అంజనా హోమియో క్లినిక్ డా॥.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, న్యూ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్ర. సెల్: 9959638214.
NTW-323110

LEASE/ RENT

★SVSL ARCADE for Corporate IT-Banks, Retail, Co-Working, Super Markets, Show Rooms etc., 10725 Sq.Fts built-up Buildings, Near: EPF Office, New Darga, NIT Road, Wgl. Cell: 8463900555, 9849197838.
NTW-323112

HOUSE FOR SALE

★Hunter Road 600 Sq.yds., E/F Property with (G+1) Independent House Built in 200 yds. for Sale @ Subedari Road, Hanumakonda. Genuine Buyers only Contact @ 9052224110.
NT-319210

OWN BUSINESS OFFER

★ 18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

WANTED

★ICICI, HDFC, Axis, Indusland Banks Personal Loans & Credit Cards for Sales. Exp. & Freshers, Female Tele Callers కావలెను. Salary+Inc., Job Location: HNK. Cont: 8886188690, 9393113929.
NTW-5683

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559
NTK-317355

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407

WANTED HOSPITAL STAFF

★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12pm to 2pm.
NTW-0334

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

- ప్రజా పాలనకు అద్భుత స్పందన
- నాలుగు నెలలకోసారి కార్యక్రమం
- మంత్రి దనసరి అనసూయ సీతక్క

వెంకటాపూర్, జనవరి 6: అర్హులందరికీ ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని, ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం చేపట్టిన ప్రజా పాలనకు అద్భుత స్పందన వచ్చిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కనీస విద్యాప్రమాణాలంలా పక్కా కార్యాచరణ అమలు చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. దశల వారీగా పాఠశాలల్లో అవసరమైన వసతులు కల్పిస్తామని, అత్యవసరమైన పనులకు ప్రతిపాదనలిస్తే అందుబాటులో ఉన్న నిధులు మంజూరు చేస్తామన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో అంకిత్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఎస్పీ శబరీష్, డీఎస్పీ రవీందర్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఎస్సై రాజు, మండల ప్రత్యేకాధికారి పిల్లి శ్రీపతి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శివకుమార్, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రిని సన్మానించిన ఆశలు

మంత్రి సీతక్కను ఆశ కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు మాధవి మాట్లాడుతూ ఆశలకు కనీస వేతనాలందించాలని, ఏఎన్ఎం పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరగా మంత్రి స్పందిస్తూ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సౌజన్య, శోభ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఆటంకం కలుగొద్దు

గోవిందరావుపేట : వచ్చే నెల 21 నుంచి ప్రారంభమయ్యే మేడారం జాతరకు వచ్చే భక్తులకు రహదారుల వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రి సీతక్క అధికారును ఆదేశించారు. శనివారం మేడారం వెళ్తున్న క్రమంలో పస్రా, మేడారం మధ్యలో ఉన్న రహదారి మరమ్మతు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ జామ్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతు పనులను నాణ్యతతో చేపట్టాలని, రాఘవపట్నం బ్రిడ్జి వద్ద అప్రోచ్ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని సీతక్క అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ డాక్టర్ శబరీష్, పీవో అంకిత్, అడిషనల్ కలెక్టర్లు శ్రీజ, వేణుగోపాల్, పలు శాఖల అధికారులున్నారు.

వెంకటాపూర్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారథి మీడియా

ములుగురూరల్: ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారథిగా మీడియా పనిచేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో సమాచార శాఖ(ప్రెస్ భవనం)కు మంత్రి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించి పట్టాలను అందిస్తామని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో సత్య పాల్‌రెడ్డి, డీపీఆర్వో రఫిక్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

పథకాలు అర్హులకు అందేలా చూస్తాం

- అధికారుల సహకారంతో సమస్యల పరిష్కారం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ, జనవరి 6 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను అర్హులందరికీ అందేలా చూస్తానని, తాను పాలకుడిని కాదని, ప్రజా సేవకుడినని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని కనిపర్తి, నాగుర్లపల్లె, గోరికొత్తపల్లి మండలంలోని దామరంచపల్లె గ్రామాల్లో శనివారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలకు ఆయన హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలను అధికారుల సహకారంతో పరిష్కరిస్తానన్నారు. వచ్చే బుధవారం నుంచి తన క్యాంప్ కార్యాలయంలో సమస్యలపై దరఖాస్తులు నేరుగా తీసుకుంటానని, ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రజా అవసరాల కోసం సింగరేణి నిధులు వినియోగిస్తామన్నారు. భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రిలో డీఎంఎఫ్ నిధులు రూ.6 కోట్లతో అధునాత వైద్య పరికరాల కొనుగోలు కోసం కలెక్టర్‌తో మాట్లాడినట్లు తెలిపారు. అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల నుంచి వసూళ్లకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నియోజకవర్గంలో 124 చెరువులు, కుంటలు తెగిపోయాయని, వాటి మరమ్మతుకు రూ. 79 కోట్లు కేటాయించి, రానున్న వానకాలం వరకు పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సామేల్, ఎంపీడీవో సురేందర్‌గౌడ్, తహసీల్దార్లు సత్యనారాయణస్వామి, రవికుమార్, ఎంపీపీ పున్నం లక్ష్మి, సర్పంచ్ సుధాకర్, తిరుపతి, నీల, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, నాయకులు గాజర్ల ఐతు, గుంటోజు కిష్టయ్య, పున్నం రవి, పుల్లూరి బాబురావు, మ్యాకల భిక్షపతి, కోలెపాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పూరేడు గుట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, కలెక్టర్ భవేశ్ మిశ్రా

పూరేడుగుట్ట జాతరకు ఏర్పాట్లు

చిట్యాల: మండలంలోని వెంచరామి శివారులో ఫిబ్రవరి 16 నుంచి 24 వరకు నిర్వహించే పూరేడుగుట్ట మినీ మేడారం జాతరకు ఏర్పాట్లు చేయనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారయణరావు అన్నారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలిసి జాతర ఏర్పాట్లపై పూరేడుగుట్టను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర నిర్వహణకు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ త్వరలోనే జాతర నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేసి, కార్యాచరణను రూపొందిస్తామన్నారు. మహిళలకు స్నాన గదులు, టాయిలెట్స్ నిర్మించి, మెరుగైన రవాణా కోసం రోడ్లకు మరమ్మతులు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ కచ్చు మల్లేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి, నాయకులు మధు వంశీకృష్ణ, మూల శంకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సాయం ..

ఏటూరునాగారం, జనవరి 6 : మండల కేంద్రానికి చెందిన వీ ఎల్లమ్మ కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు ఆదేశాల మేరకు రూ. 5వేలు ఆర్థిక సాయం శనివారం పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గండపెల్లి నర్సయ్య, వార్డు సభ్యుడు చిప్ప నాగరాజు, బంధువులు, గ్రామ పెద్దలు శ్రీనివాస్, పెద్ద మొండయ్య, రామయ్య, చెన్న కేశవులు, గండపెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం

గోవిందరావుపేట, జనవరి 6 : గ్రామాల అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని, వారి కృషి మరువలేనిదని ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు మండలంలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధిని సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జడ్పీటీసీ హరిబాబు మాట్లాడుతూ మండలాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేశారన్నారు. మచ్చాపూర్ సర్పంచ్ రేగూరి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు తమకు ఎంతో బాసటగా నిలిచారన్నారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ మమత తదితరులున్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

వెంకటాపురం (నూగూరు)/వాజేడు, జనవరి 6 : రోగులకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్ అన్నారు. పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. శనివారం వెంకటాపురం, వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న తీరుతో పాటు రికార్డులు, హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. ఆయన వెంట వైద్యాధికారులు శ్రేష్ఠ, మధుకర్ తదితరులున్నారు

రాజీయే రాజమార్గం..

కృష్ణకాలనీ, జనవరి 6 : రాజీయే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాంరెడ్డి సూచించారు. పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓం సాయి సిమెంట్, ఐరన్ దుకాణాల్లో కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నచిన్న విషయాలకు గొడవలు పెట్టుకొని, కొట్టుకొని పెద్దవిగా చేసుకోవద్దని, క్రిమినల్ కేసుల్లో ఇరుక్కోవద్దన్నారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో పరిష్కరించుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎదులాపురం శ్రీనివాస్, ఓం సాయి దుకాణ యజమాని రవీందర్ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు..

తల్లిని చంపిన తనయుడి అరెస్ట్

రేగొండ, జనవరి 6 : మతి స్థిమితం కోల్పోయి కన్న తల్లిని అతి కిరాతకంగా చంపి మరో మహిళపై దాడి చేసిన కంచరకుంట్ల రాజిరెడ్డిని శనివారం రాత్రి అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు చిట్యాల సీఐ వేణుచందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన రాజిరెడ్డి మతిస్థిమితం కోల్పోయి తన తల్లి హైమ ను శుక్రవారం తెల్లవారు జామున రోకలిబండతో కొట్టి చంపాడు. అడ్డు వచ్చిన మరో మహిళ ఊకంటి జ్యోతిని తీవ్రంగా గాయపరిచాడు. కాగా, రాజిరెడ్డిని చిన్నకోడెపాకలో అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. ఆయనతో పాటు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఏటూరునాగారం, జనవరి 6 : మండల కేంద్రంలో ప్రధాన రహదారికి మంజూరైన రూ. 50 లక్షలతో సీసీ పనులను శనివారం ప్రారంభించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం రామ్మూర్తి, కాంగ్రెస్ నాయకులు చిటమట రఘు, అయూబ్, ఖలీల్, గుడ్ల దేవేందర్, ముక్కెర లాలయ్య, వావిలాల నర్సింగారావు, వావిలాల ఎల్లయ్య, అక్బర్ పాల్గొన్నారు.

ముగిసిన 'ప్రజా పాలన'

మొదలైన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ

కృష్ణకాలనీ/మహదేవపూర్/మహాముత్తారం/గణపురం/చిట్యాల/మొగుళ్లపల్లి/కాటారం/టేకుమట్ల, జనవరి 6 : ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం చేపట్టిన ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో శనివారం ముగిసింది. చివరి రోజు ఆయా గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు. ఇందులో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో శనివారం సాయంత్రం వరకు అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. మహదేవపూర్ మండలంలోని ఆయా గ్రామాల నుంచి 10 వేల దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో రవీంద్రనాథ్ తెలిపారు. కాగా, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభం కాగా, మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో సుధీర్‌కుమార్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీవో ప్రసాద్, జీపీ కార్యదర్శులు అంగోత్ సమ్మయ్య, సతీశ్, దామోదర్‌రెడ్డి, అంజలిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు. మహాముత్తారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తులను ప్రత్యేకాధికారి, ఇతర అధికారులు, సిబ్బంది స్వీకరించారు. గణపురం మండల వ్యాప్తంగా శనివారం 17 గ్రామ పంచాయితీల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఇప్పటి వరకు మొత్తం 13,759 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాగా, దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. కాగా, తప్పులు దొర్లకుండా ఎంట్రీ చేయాలని ఎంపీడీవో అరుంధతి అధికారులకు సూచించారు. చిట్యాల మండలంలో శనివారం వరకు 13,511 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో రామయ్య తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. మొగుళ్లపల్లి మండలంలోని 25 జీపీల్లో దరఖాస్తుల స్వీకరణ శనివారం ముగియగా, ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణవేణి తెలిపారు. కాటారం మండలంలోని 24 జీపీల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి 13,612 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 5 గ్యారెంటీల కోసం 12,666, రేషన్‌కార్డులు, ఇతర సమస్యలపై 946 వచ్చినట్లు ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీవో ఉపేంద్రయ్య తెలిపారు. కాగా, దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ప్రారంభించగా, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, తహసీల్దార్ నాగరాజు పరిశీలించారు. టేకుమట్ల మండలంలోని 24 జీపీల్లో శనివారం వరకు 10,865 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో అనిత తెలిపారు. అలాగే ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని 12 జీపీల్లో శనివారం వరకు ప్రజాపాలనలో భాగంగా 9,712 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

భూపాలపల్లి : వినతులు స్వీకరిస్తున్న వార్డు కౌన్సిలర్ మురళీధర్

భూపాలపల్లిలో 16,572 అర్జీలు స్వీకరణ

భూపాలపల్లి రూరల్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చివరి రోజైన శనివారం నిర్వహించిన ప్రజా పాలనలో ప్రజల నుంచి 16,572 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి మండలంలో 2,037, చిట్యాలలో 1,420, గణపురంలో 1,421, కాటా రంలో 963, మహాదేవ్‌పూర్‌లో 1,062, మల్హార్ లో 1,029, మొగుళ్లపల్లిలో 1,167, మహా ముత్తారంలో 648, రేగొండలో 3,703, పలిమెలలో 208, టేకుమట్లలో 1,186, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 1,728 అర్జీలు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

ములుగు జిల్లాలో 1,09,669 దరఖాస్తుల స్వీకరణ

ములుగు రూరల్: ఐదు గ్యారెంటీల అమలులో భాగంగా ములుగు జిల్లాలో చేపట్టి న ప్రజా పాలన శనివారం ముగిసింది. గత నెల 28న ఈ కార్యక్రమం ప్రారంభం కాగా, జిల్లాలోని 174 గ్రామ పంచాయతీల్లో ప్రజల నుంచి 1,09,669 దరఖాస్తులను అధికారు లు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించగా, ఈ నెల 17వరకు పూర్తిచేయనున్నారు.

108లో ప్రసవం..

తాడ్వాయి /గోవిందరావుపేట, జనవరి 6 : ములుగు జిల్లా, తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన (ఊకే శాలిని) గర్భిణికి శనివారం పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. వెంటనే 108 సిబ్బంది ఈఎంటీ శివలింగం ప్రసాద్, పైలట్ కరుణాకర్ తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చేరుకొని ఆమెను దవాఖానకు తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలో పస్రా గ్రామంలో నొప్పులు అధికమవడంతో ఈఆర్‌సీపీ డాక్టర్ గోపీనాథ్ సూచనలతో సిబ్బంది ప్రసవం చేశారు. మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డను గోవిందరావుపేట ప్రాథమిక వైద్యశాలకు తరలించారు.

మాదక ద్రవ్యాల వాడకం ప్రమాదకరం

డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

కాటారం, జనవరి 6 : మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదకరమని, ఒక్కసారి దరిచేరితే వినాశనమేనని, అలాంటి డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి సూచించారు. ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు శనివారం మల్హార్ మండలం కొయ్యూరులో విద్యార్థులు, యువకులతో కలిసి అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు రవాణా చేసినా, అమ్మినా చట్టరీ